విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 14, జనవరి 2024

ప్రజలందరికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర–ఆత్మకూరు టౌన్: వైసీపీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం అత్యంత మిక్కిలి ప్రమాదకరమైనదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ చట్టానికి సంబంధించిన ఆర్డినెన్స్ కాపీలు అన్ని శాఖ మండల, నియోజకవర్గాలలోమీ ఇంటి ముంగిళ్ల భోగిమంటల్లో దగ్ధం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పిలుపు నిస్తున్నదన్నారు. ఈకార్యక్రమం శాఖ మండల, నియోజకవర్గాల ప్రజా సంఘాల లీడర్లు పాటించాలని ఆయన కోరారు.

బాబుకే గ్యారెంటీ లేదు- ఎమ్మెల్యే గంగుల

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకే గ్యారెంటీ లేదని ప్రజలకు ఎలా షూరిటీ ఇస్తారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తుడుమలదిన్నె, గోవిందపల్లె గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. దేశంలోనే సంక్షేమ పథకాలు 98 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు తెలుగుదేశం నాయకులు బూటకపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని మళ్ళీ వారిని నమ్మితే మనలను మోసం చేయడం జరుగుతుందన్నారు. పాదయాత్ర సందర్భంగా జగనన్న ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి అమలు చేశారని సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. జెడ్పిటీసీ పుణ్య లక్ష్మిదేవి, సర్పంచులు ఉమాదేవి, వైసీపీ మండలాధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి, నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడిలకు జనసేన మద్దతు

విశాలాంధ్ర–బేతంచెర్ల : 33 రోజుల నుండి అంగన్వాడీల సమ్మెకు డోన్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు చల్లా మద్దిలేటిస్వామి, ఉమ్మడి కర్నూలు జిల్లా కార్య నిర్వాహణ కమిటీ సభ్యుడు నాగరాజుల ఆధ్వర్యంలో శనివారం మద్దతు పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు న్యాయవరమైన రూ.26 వేల వేతనం,పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వారి డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 2024 ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి జనసేన- టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో అంగన్వాడీలకు న్యాయం చేసేగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల నాయకుడు మద్దయ్య నాయుడు, నవీన్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కు పరామర్శ

విశాలాంధ్ర –చాగలమర్రి: మండలంలోని పెద్దవంగలి గ్రామంలో ఇటీవలే అపరేషన్ చేయించుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆదిశేషయ్యను ఆళ్లగడ్డ నియోజకవర్గ ఆ పార్టీ నాయకులు భార్గవ రామ్ పరామర్శించారు. విషయం తెలుసుకున్న భార్గవరామ్ శనివారం గ్రామానికి చేరుకొని కాలుకు శస్త్ర చికిత్స చేయించుకన్న ఆదిశేషయ్యని పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు.ఆయన వెంట నాయకులు నాగేంద్ర, సంజీవరాయుడు, మహబూబ్ బాషలు ఉన్నారు.

వెండి హారతి పళ్లెం విరాళం



విశాలాంధ్ర–రుద్రవరం: మండలంలోని కొండమాయపల్లి పంచాయతీ వెలగలవల్లి గ్రామ పొలిమేర లోని శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం ఘనంగా స్వామివార్లకు విశేష పూజలు జరిగాయి. ఈసందర్భంగా స్వామివారి ఆలయానికి జిల్లెల్లకు చెందిన ఇందూరి సునీల్ కుమార్‌రెడ్డి సునీత దంపతులు 850 గ్రాముల వెండి హారతి పళ్లెం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట రంగనాయకులు, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు, కార్యవర్గ సభ్యులు రఘునాథరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కేశవరెడ్డి, సూర్యనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు అల్పాహార భోజనాన్ని ఏర్పాటు చేశారు.

మల్లన్న సన్నిధిలో..

విశాలాంధ్ర– శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబమల్లి కార్జున స్వామివార్లను తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ సత్యనారాయణ శనివారం దర్శించుకొని సేవించుకున్నారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచనం మండపంలో చీఫ్‌జస్టిస్‌ని ఆలయ అర్చక వేద పండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు.

సేవాగుణంతోనే క్రికెట్ టోర్నమెంట్



విశాలాంధ్ర –ఆత్మకూరు టౌన్ : శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో నడుపు తున్న కార్తీక్ ప్రీమియర్ లీగ్‌కు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి విచ్చేసి క్రీడా ఏర్పాట్లు, జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ ఏదో సా ధారణంగా నడిచే క్రీడా పోటీలని భావించానని, కానీ ఇంత పెద్ద ఎత్తు న నడుస్తున్న విషయం నిజంగా ఇక్కడికి వచ్చి చూసిన తర్వాత అర్థ మవుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఈక్రీడా పో టీలు సేవా దృక్పథంతోనే నడుపుతున్నామని, సేవాగుణంలో నా కంటే ఒక అడుగు మా తనయుడు కార్తీక్‌రెడ్డి ఉన్నాడని వ్యాఖ్యానించారు. క్రీడాకారులకు శిల్పా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటదని పునరుద్ఘాటించారు. కొద్దిసేపు క్రీడా మైదానంలో క్రికెట్ ఆడి క్రీడాకారులతో పాటు పార్టీ శ్రేణులకు ఉత్సాహ పరిచారు. కార్తీక్‌రెడ్డి ప్రీమియర్ లీగ్‌కు అనంతపురం జిల్లా నుంచి వచ్చిన అంపైర్లను అభినందిస్తూ, క్రీడా పోటీలు సక్రమంగా జరగడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఆర్గనైజర్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నకిలీ ముఠా గుట్టురట్టు

▶▶ ఆర్టీఏ శాఖాధికారుల మంటూ మోసం చేస్తున్న ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

▶▶మీడియాకు వివరాలు వెల్లడించిన డీఎస్పీ

విశాలాంధ్ర–ఆళ్లగడ్డ : మండలంలోని చింతకుంట సమీపంలో ఆర్టీఏ శాఖ అధికారులమని చెప్పి వాహన తనిఖీ లు చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న నకిలి ముఠాను శనివారం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. కారు దానిపై ప్రభుత్వ వాహనం అని రాసి రహదారులపై వాహనదారులను ఆర్టీవో అధికారులుగా బెదిరిస్తూ డబ్బులు అడ్డుకుంటున్న ముఠా సభ్యుల ఆట కట్టించారు పట్టణ పోలీసులు. అందుకు సంబంధించి శనివారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ వెంకటరామయ్య మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరామయ్య మాట్లాడుతూ పట్టణానికి చెందిన చెందిన విల్సన్ కుమార్, దూదేకుల ఉసేనయ్య, చిన్న వెంకటేశ్వర్లు అనే ముగ్గురు ఓ ముఠాగా ఏర్పడి రాత్రి సమయాల్లో వాహనాలను ఆపి ఆర్టిఓ అధికారులమని బెదిరించే వారన్నారు. పెద్ద చింతకుంట శివారులోని కాశీనాయన ఆశ్రమం వద్ద వాహనాలు ఆపి డ్రైవర్లను బెదిరిస్తుండగా పట్టణ ఎస్ఐ వెంకటరెడ్డి సమాచారం అందుకొని సిబ్బందితో దాడి చేసి ముఠాసభ్యులను అదుపులోకి తీసుకోవడంతో పాటు కారు, రెండు సెల్‌ఫోన్‌లను,రూ.2200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెంకటరామయ్య తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలు అయి డబ్బుల కోసం మోసం చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ హుస్సేని, కానిస్టేబుల్ ఉదయ్ మునీశ్వర్, హెూంగార్డులు ప్రసాద్,ఓబులేసు, రుద్రుడు లను డీఎస్పీ వెంకటరామయ్య అభినందించారు. మీడియా సమావేశంలో టౌన్ సీఐ రమేష్ బాబు, ఎస్ఐ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

చెవిలో పువ్వులు పెట్టుకుని అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర–డోన్ : ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెవిలో పువ్వులు పెట్టుకొని ప్రభుత్వానికి నిర సన వ్యక్తం చేసినట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. లక్ష్మీనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి ఎస్.పులిశేఖర్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కో- కన్వీ నర్ జులేఖ తెలిపారు.శనివారం స్థానిక ఐసీడీఎస్ కార్యా లయం ఆవరణలో 33వ రోజు ఏఐటీయూసీ నియోజక వర్గ అధ్యక్ష కార్యదర్శులు ఏం. పుల్లయ్య, జి.అబ్బాస్ ఆధ్వ ర్యంలో కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలతో చర్చల పేరుతో కాల యాపన చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేయడం సమం జసం కాదన్నారు. జీవో నెంబర్ 2 ద్వారా బెదిరిస్తూ నోటీసులు ఇవ్వడం ఉద్యోగాలు నుండి తీసేస్తామని అన దం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో నాయకులు ఎన్. కె. రామమోహన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ డోన్ కార్యదర్శి చాందిని, సెక్టార్ లీడర్స్ సుగుణ, స్వర్ణ, నిర్మల, జయలక్ష్మి, మంగమ్మ, శ్రీదేవి, నీరజ, నాగేంద్రమ్మ అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలను దగా చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : పాలన చేతకాక అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి ఆరోపించారు. శనివారం మండలంలోని పెట్నికోట, మీర్జాపురం, ఇటిక్యాల గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రజా వేదిక కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు. ఆయఆయా గ్రామాల టిడిపి నాయకులు, అభిమానులు, ప్రజలు మాజీ ఎమ్మెల్యే బిసి కి ఘనస్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగి టిడిపి అధికారులోకి రాగానే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాల గురించి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరుపై ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలే మండిపడుతున్నారని దీనిని బట్టి ఆయన ఎంత నియంతో అందరికీ తెలుస్తున్నది అన్నారు. నిరంకుశ పాలనకు త్వరలోనే ముగింపు పలుకుతామన్నారు. గత టిడిపి ప్రభుత్వహయాంలో అన్ని మతాల వారు సంతోషంగా పండుగ చేసుకునేందుకు కానుకలను ఇచ్చామని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పేదలను వండుగ కనుక చేస్తున్నది అన్నారు. సిఐడి ని అడ్డం పెట్టుకుని చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం కక్షే సాధింపులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. జగన్ పైనే తీవ్ర నేర ఆరోపణలకు సంబంధించి 38 కేసులు ఉన్నాయని సిబిఐ, ఈడి సంస్థలు చార్జీ సీట్ దాఖలు చేశాయని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే అందరికీ ఉపయోగపడే ఆరు భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. లక్షలాది రూపాయలతో పెట్నికోట,మీర్జాపురం, ఇటిక్యాల గ్రామాలను టీడీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేశామని, వైసిపి ప్రభుత్వం మాత్రం గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మీరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు పెట్నికోట నాయకులు గొంగటి హుస్సేన్ రెడ్డి, యాతం సత్య రెడ్డి, నారాయణరెడ్డి, నంద్యాల ప్రసాద్, మీర్జాపురం నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ఎల్ఐసి చిన్నపరెడ్డి, రామకృష్ణ, ఇటిక్యాల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర విభాగ ఉద్యోగులు ఆర్థికమంత్రి బుగ్గనకు వినతి

విశాలాంధ్ర–బేతంచెర్ల: 104, 108ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం అందచేశారు. తమ సమస్యలు పరిష్కరించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి, ఆప్కాసు రాష్ట్రంలోని 104, 108ఉద్యోగులు విలీనం చేయాలని ఆర్థికమంత్రిని కోరారు. సురేష్ కుమార్, ప్రసాద్, నాగార్జున, రవి, మదన్మోహన్ రెడ్డి, శేఖర్‌లు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

అయోధ్య ఆహ్వాన పత్రిక అందజేత

విశాలాంధ్ర–బనగానపల్లె : అయోధ్య శ్రీ రామ జన్మభూమిలో ఈనెల 22 న జరగనున్న బాలరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గీతామందిర నిర్వాహకులు శ్రీజయదేవ ఆనంద గిరి స్వామీజీకి రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నుండి అందిన ఆహ్వానాన్ని పట్టణ శివారులోని చింతమాను మఠం విశ్వహిందూ పరిషత్ బనగానపల్లె ప్రఖండ కార్యదర్శి ఓబుల్‌రెడ్డి, అట్టిమునిస్వామి దేవస్థాన నిర్వాహకుడు దొంత వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో విశ్వ హిం దూ పరిషత్ రామసేవకులు, నాగమల్లారెడ్డి, శంకరయ్య, హరినాథ్‌గౌడ్, మహేశ్వర్‌రెడ్డి, వీసీ మద్దిలేటి, పద్మావతిదేవి, సోమేశ్వరిలు పాల్గొన్నారు.

వేతనపెంపులేని చర్చలకు ఎందుకు పిలిచారో మరి..!

విశాలాంధ్ర–రుద్రవరం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండలంలోని పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసన దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. శనివారం చేపట్టిన సమ్మెకు ఏఐటీయూసీ, సిఐటియు, రైతు సంఘం నాయకులు మద్దతు పలికారు. అనంతరం అంగన్వాడి నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి అక్క, చెల్లెమ్మలకు జీతాలు పెంచాల్సిన బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకొని, కేవలం చర్చల పేరుతో అంగన్వాడీలను ఆహ్వానించి బెదిరింపుల ద్వారా తమ ఉద్యమాన్ని అనిచివేసేప్రయత్నం చేస్తుంది అన్నారు. నిన్నటి రోజు చర్చలకని పిలిచి జీతాలు మాత్రం పెంచం, జూలై నెలలో పెంచుతాం, మా పాలసీ మేటర్ అంటూ ఊసరవెల్లి మాటలు సజ్జల రామకృష్ణారెడ్డి అంటున్నారని, వెంటనే ఉద్యోగంలో జాయిన్ కాకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని అంగన్వాడీలను బెదిరించే విధంగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికల కంటే ముందు పాద యాత్రలో అనేక రకాల హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి ప్రస్తుతం మాట తప్పార న్నారు. జీతాలు పెంచే వరకు తమ ఉద్యమాన్ని ఆపేది లేదని, సమ్మెను మరింత తీవ్రతంగా కొనసాగిస్తామని అన్నారు.

ముస్లిం మైనారిటీలందరు టీడీపీ వైపే మొగ్గు

విశాలాంధ్ర – డోన్ రూరల్ : ముస్లిం మైనార్టీలందరు టీడీపీ వైపు ఉన్నారని ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన మండలి ఛైర్మన్ అహ్మద్ షరీఫ్ అన్నారు. శనివారం సాయి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అహ్మద్‌షరీఫ్ , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్ , నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర కమిటి కార్యనిర్వహక కార్యదర్శి వహీద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తెలుగుదేశంపార్టీ ప్రభుత్వంలో ముస్లిం - మైనార్టీ ల కొరకు దుల్హన్ పథకం, రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, మైనారిటీ కార్పోరేషన్, విదేశీ విద్య,షాదిఖాన ఏర్పాటు ఇలా ఎన్నో పథకాలు ముస్లిం - మైనారిటీ అభ్యున్నతికి తెలుగుదేశంపార్టీ పాటు పడిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మైనారిటీలపై ప్రతి చోటా దాడులు జరుగుతన్నాయని, రెండేళ్ల క్రితం కిందట నంద్యాలలో అబ్దుల్ సలాం వేధింపులకు గురై కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో అప్పులమంత్రి బుగ్గనను ఇంటికి పంపడానికి ముస్లిం మైనారిటీలు కలసికట్టుగా టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు ఆలంకొండ నభి, అల్లాబకాష్, నజీర్, అడ్వకేట్ హారుణ్, మాజీ ఎంపీటీసీ జాకీర్, మైనారిటీ కమిటి నాయకులు ఎం.ఎస్.వలి, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖాజాపీరా, జిల్లా టీడీపీ టీయన్ టీయుసీ అధ్యక్షులు అజీజ్, డోన్ పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, మాజీ ఎంపీటీసీ సలాం, ఫయాజ్, పట్టణ మైనారిటీ కమిటీ అధ్యక్షులు మస్తాన్, మైనారిటీ కమిటి ఉపాధ్యక్షులు అన్వర్ బాషా, ముల్లా, జనసేనా బ్రహ్మం, పట్టణ మైనారిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి అలీబాబా, జాబర్, రహిమాన్, సయ్యద్, సర్దార్‌పాష, నియోజకవర్గ టీడీపీ ఐటిడిపి అధ్యక్షులు హుస్సేన్ పీరా, చంద్‌బాష,వలి, హుసేన్ పీరా, జనసేనా లాల్ షబ్బీర్ టీడీపీ యువ నాయకుడు గౌతం రెడ్డిలు పాల్గొన్నారు.

బృంగి వాహనంపై శివపార్వతులు

విశాలాంధ్ర– శ్రీశైలం: ప్రముఖ శైవక్షేత్రం శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు అయినా శనివారంస్వామి అమ్మవార్లు బృంగివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు బ్రహ్మో త్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు హెూమాలు అర్చనలు, శేష పూజలు నిర్వహించారు సాయంకాల పూజలు అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవముత్తులను నూతన వస్త్రాలతో పలు రకాల పూలతో అలంకరించి అక్క మహాదేవి అలంకరణ మండపంలో అలంకరణ పూజలను నిర్వహించి సాంప్రదాయబద్ధంగా మేళతాళాల నడుమ మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు దేవస్థానం వారు ఏర్పాటుచేసిన జానపద కళారూపాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి బ్రహ్మోత్సవంలో బృంగి వాహనంపై దర్శనం ఇచ్చిన స్వామి అమ్మవార్లను చూసి ఆధ్యాత్మిక భావనకు లోనైనారు ఈ విశేష కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి పెద్దిరాజు దంపతులు ఆలయ అధికారులు అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర –ఆత్మకూరు టౌన్: అన్ని సామాజిక ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు సమన్వయం చేస్తూ జెండా పట్టిన ప్రతి కార్యకర్తకు శ్రీశైలం నియోజకవర్గం లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అండగా నిలిచారని పట్టణ ఉపాధ్యక్షులు వరకవి నాగరాజు, మూల సుబ్బయ్య లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని శాలువతో పూల పుష్పంతో గౌరవప్రదంగా సన్మానించారు. నీలాంటి యువకులు పార్టీ కోసం ఉత్సాహంగా పని చేయాలంటూ తెలియజేశారు. పట్టణ ఉపాధ్యక్షులు వరకవి నాగరాజుకు సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో కీలకంగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ ఉత్సాహంగా ముందుకు వెళ్తామని పట్టణ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి తెలియజేశారు. మూల సుబ్బయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్ ఎమ్మెల్యే శిల్పాను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల పట్టణంలోని 13వ వార్డులో రూ.26 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్‌లు, అలాగే 14వ వార్డులో రూ.35 లక్షలతో డ్రైనేజ్‌లను శనివారం ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, కౌన్సిలర్స్ విమలమ్మ, కాల్వ సరస్వతి, వార్డు ఇన్చార్జిలు సోమశేఖర్ రెడ్డి, నాగరాజు చేతులమీదుగా ప్రాంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నంద్యాల పట్టణాభివృద్ధి ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, ప్రతిరోజు ఏదో ఒకవార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, రామ సుబ్బయ్య, ప్రసాద్, నాగరాజు, 13వ వార్డు వైసిపి నాయకులు టీవై శివయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవచేయడం దేవుడిచ్చిన వరం

విశాలాంధ్ర–నంద్యాల : పేదలకు సేవ చేయడం దేవుడిచ్చిన వరమని నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నూనెపల్లె, హరిజన వాడలోని మహిళలకు చీరెలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అన్నారు.వ్యాపారంలో సంపాదించిన డబ్బు కంటే సేవలోనే తృప్తి ఉందన్నారు.రాజకీయాలకు అతీతంగా పేదవారికి సేవచేస్తున్నానని అన్నారు.సంక్రాంతి పండుగకు మహిళలకు తనకు తోచిన విధంగా గోస్పాడు,నంద్యాల లోని నూనెపల్లె హరిజన వాడలో చీరెలు పంపిణీ చేశామన్నారు. పట్టణంలో మరిన్ని ప్రాంతాల్లో చీరెలు పంపిణీ చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఊహించని విధంగా పలు సేవాకార్యక్రమాలు చేస్తానని అన్నారు.ప్రజలందరి ఆశీస్సులు కలగాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ నూనెపల్లె నాయకులు మద్దిలేటి, కృష్ణారెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు స్వాతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లక్ష్మి,బాలముని, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చంక కర్రలు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల పట్టణంలోని వికలాంగుల కార్యాలయంలో ఆర్యవైశ్య యువ రాజకీయ నాయకులు జి.రాజేష్ సహకారంతో 20 మంది వికలాంగులకు చంక కర్రలు ఆయన స్నేహితుడు మురళీమోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నంద్యాల లయన్స్‌క్లబ్, నంద్యాల దివ్యాం గుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ లయన్స్ సేవాసంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో రాజేంద్ర ప్రసాద్ సౌజన్యంతో 20వేల రూపాయల విలువ చేసే చంక కర్రలు 20 మంది దివ్యాంగులకు, ఐదుగురు పేద దివ్యాంగ విద్యార్థులకు ఉప కార వేతనాలు పంపిణీ చేశారు.ముందుగా మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డా.రవికృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు పీవీసుధాకర్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి నాగరాజు, జోన్ చైర్మన్ చంద్రమోహన్, జిల్లా చైర్మన్ ఎం.పీవి. రమణ య్య,మురళీమోహన్, యూసుఫ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్య క్షులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు..

విశాలాంధ్ర –బనగానపల్లె: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోసంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే తనయుడు కీ.శే నాగార్జున రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు శనివారం ఏర్పాటు చేశారు.ఈ పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు (జయమ్మ) పాల్గొని ప్రారంభించారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన విజేతలకు కాట సాని జయమ్మ బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, బానుముక్కల సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీపీ మానసవీణ, ఎల్లమ్మ, దీవెనమ్మ, వేణుగోపాల్, శ్రీరామ సుబ్రహ్మణ్యం, హనుమాన్, శ్రీనివాసులు, డా.రవికుమార్, మారుతి, రవికుమార్, సుప్రజ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

నేడు న్యూ కేటగిరి వృషభరాజముల

బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర –జూపాడు బంగ్లా: మండలంలోని తరిగోపుల గ్రామంలో శ్రీ అనంత నాగేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ లో న్యూ కేటగిరి వృషబాల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు మద్దికుంట కృష్ణారెడ్డి ,జయ నాగేశ్వర్ రెడ్డి ,కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి తెలిపారు. ఎంట్రీ ఫీజు 600 రూపాయలు చెల్లించి మంగళవారం ఉదయం 7:00 లోపు వృషబాల పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా వారు తెలిపారు. మొదటి బహుమతి 50 వేల రూపాయలు, రెండవ బహుమతి 40 వేల రూపాయలు, మూడవ బహుమతి 30 వేల రూపాయలు, నాలుగవ బహుమతి 20వేల రూపాయలు, ఐదవ బహుమతి పదివేల రూపాయలు, ఆరవ బహుమతి 5000 రూపాయలు గెలుపొందిన వృషభలకు బహుమతులు అందజేయున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 14,జనవరి 2024

మిరప పంటను దున్నేస్తున్న రైతు

విశాలాంధ్ర - గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్ల లో బేతాళ బడేసా నాలుగు ఎకరాలు మిరప పంటను సాగు చేశాడు.మిరప పంటకు ఎకరాకు 2లక్షలు పెట్టుబడి పెట్టాను దాదాపు 4ఎకారాలకు పెట్టుబడి 8లక్షలు పెట్టుబడి పెట్టాను.ఒక్కసారి పంట కోత 4ఎకరాలకుగాను 16క్వింటాలు వచ్చింది.అయితే రెండో కోతకు జెమినీ వైరస్ పంటకు సోకడంతో గజ్జిముడత రావడంతో ఆకుముడత,పూత రాలిపోవడం, చెట్టు ఎండిపోతుంది. వైరస్ సోకడంతో పిచికారి ముందు కొట్టిన కూడా వైరస్ నయం కాకపోవడం తో పోలంతా వైరస్ సోకడంతో ట్రాక్టర్ దున్నేశాడు.దాదాపు మండలం లో మిరప పంట 2వేల ఎకరాలు రైతులు సాగు చేశారు. అలాగే ఈ సంవత్సరం వర్షం కూడా అంతంత మాత్రమే కురవడంతో రైతులు తీవ్ర నష్టపోయారు.రాష్ట్రప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవడంలో విఫలం అయిందని రైతులు వాపోతున్నారు.రాష్ట్రప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.నష్టపోయన మిరప పంట రైతులను పంటభీమా ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

రైతు బేతాళ బడేసా

రైతు బేతాళ బడేసా మాట్లాడుతూ నేను మిరప పంట 4ఎకరాలు సాగు చేశాను. మిరప పంట వైరస్ సోకడంతో ట్రాక్టర్ మిరప పంటను దున్నేశాను. దాదాపు 8లక్షలు అప్పు చేసుకున్నాని రైతు బేతాళ బడేసా వాపోయాడు.

20, 21 న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామాంజనేయులు, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.మాధవస్వామి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరులో సిపిఐ కార్యాలయం లెనిన్ భవన్ లో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ముద్రించిన" కరపత్రం "ను చేతి వృత్తి దారుల సమాఖ్య ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామాంజనేయులు, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.మాధవస్వామి,చేతి వృత్తి దారుల సమాఖ్య ఎం.కారన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.పంపన్న గౌడు,సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న లతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా కే.రామాంజనేయులు మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమానికే స్ఫూర్తి నిచ్చి విదే శీ వస్త్రాలను బహిష్కరించి బ్రిటిష్ తెల్లదొరల పాలనను కొట్టేందుకు స్వదేశీ ఖాదీ వస్త్రాలను తయారు చేసిన ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన చేనేత ఉద్యమం,స్వాతంత్ర అనం తరం అధికారం లోకి వచ్చిన తరువాత కేంద్ర,రాష్ట్ర పాల కులు అనుసరించిన పారిశ్రామిక,ఉదారవాద,ఆర్థిక విధానాల వల్ల కార్పొరేట్ వ్యాపారులు పెద్ద ఎత్తున నడుపుతున్న భారీ నూలు మిల్లులలో తయారుచేసిన వస్త్రాలు మార్కెట్‌లో ప్రవేశించడం వల్ల చేతితో తయారు చేసే వస్త్రాలకు నాణ్యత ఉన్నప్పటికీ కారు చౌకగా ఇచ్చే మిల్లుల బట్టల వల్ల పోటీకి తట్టుకోలేక చేనేత రంగం పూర్తిగా దెబ్బతిని చేనేత కార్మికు లకు ఉపాధి లేక అర్ధాకలి తో జీవిస్తూ ఆకలి చావులకు గురవుతున్నప్పటికి, పాలకవర్గాలు చేనేత రంగాన్ని కబలించిన కార్పొరేట్ వ్యాపారులతో కుమ్మక్కయిన బిజెపి నరేంద్ర మోడీ మోసపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొ రేట్లకే వత్తాసు పలుకుతున్నారని,చివరికి చేనేత జాతీయ అడ్వైజరీ బోర్డు ని కూడా రద్దుచేసి చేనేత రంగానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపిస్తు న్నారని,ఇదే దారి లో రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలముందు చేనేత రంగాన్ని కాపాడుతానని,ఆకలి చావులకు గురికాకుండా చేనేత కార్మికులను ఆదుకుంటానని మాయ మాటలు చెప్పి తన పాలన ముగుస్తున్నప్పటికి,ఆచరణలో రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.వ్యవసాయ రంగం తర్వాత ప్రధానంగా చేనేత రంగాన్ని కాపాడుకొని,చేనేత కార్మికులను ఆదుకోవడానికి మంగళగిరి లో ఈనెల 20,21 తేదీల్లో జరిగే చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణను చేపడతామని చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కార్యదర్శి మాధవ స్వామి తెలిపారు. చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కేంచు గుండు శివప్రసాద్,కనికె బడేసా,బుగిడే శివ,వ్యవసా య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు నిత్యావసర సరుకుల కిట్లు అందజేత

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ జర్నలిస్టులకు నిత్యావసర వస్తువుల కిట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు నిరంతరం పాటుపడుతున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో సమయపాలన లేకుండా ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా కొన్ని సందర్భాలలో కుటుంబాలకు దూరంగా నిబద్ధతతో వృత్తి ధర్మాన్ని జర్నలిస్టులు నిర్వహిస్తున్నారని చెప్పారు .ఈ సంక్రాంతి వేడుకలను జర్నలిస్టులు తమ కుటుంబాలతో సంతోషంగా కలిపి జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోజర్నలిస్టులు మనోహర్, శ్రీనివాసులు, రామస్వామి, చెన్నయ్య, మల్లికార్జున, ఆంజనేయులు, రామకృష్ణ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ భూ హక్కుల చట్టం 2023 జీవో కాపీలు దగ్ధం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: భోగి మంటలలో ఏపీ భూ హక్కుల చట్టం 2023 జీవో కాపీలను దగ్ధం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజా సాహెబ్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్పలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో జీవో కాపీల ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఏపీ భూహక్కుల చట్టం వలన సన్న, చిన్న కారు రైతులు తీవ్రంగా నష్ట పోవడం జరుగుతుందన్నారు. తక్షణమే భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద ఈరన్న, ఉమాపతి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, నాయకులు రామానాయుడు, పెద్ద ముని, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్టు రూ.21,690 స్వాధీనం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని తంగర డోన గ్రామంలోని పాత మార్కె ట్ చింతమాను కింద పేకాట ఆడుతున్న ఐదు మంది జూదరులను శనివారం అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 21,690 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ హనుమంతప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు తంగరడోన గ్రామంలో పేకాట జూదరులపై దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో బసవరాజు, వీరన్న, బాబు, నల్లన్న వసంత కుమార్ లను పట్టు పడడం జరిగిందన్నారు. మండలంలో అక్రమ మద్యం అమ్మకాలు, పేకాట జూదం వంటి అసంఘీక కార్యకలాపాలు సాగిస్తున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సిఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సై వరప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్య దర్శి కారుమంచి విమర్శించారు.శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూ రులోని స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ అధ్యక్షతన ఏఐవైఎఫ్ నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువజన, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబి స్తున్నదని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తెస్తానన్న నరేంద్ర మోడీ,అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తకపో వడం విడ్డూరంగా ఉందన్నారు రాబోయే రోజుల్లో యువత తమ ఓటుతో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. **ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక...**ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులుగా మహ్మద్ హుస్సేన్, కార్యదర్శిగా దస్తగిరి, కోశాధికారిగా గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్షావలి, రాజు, సలీం, దాదాబాయ్, శివరాజు, వీరేష్, సుందర్ రాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య

విశాలాంధ్ర-కోసిగి : మండల పరిధిలోని మూగులదొడ్డి గ్రామానికి చెందిన కురువ.ముత్తన్న (30) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో శనివారం తెల్లవారు జామున ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మృతుని భార్య తరచూ గొడవ పడేదని , గత కొంతకాలంగా భార్యాభర్తలిద్దరూ గొడవలు పడేవారన్నారు. మృతుని భార్య కోసిగి పోలీస్ స్టేషన్లో భర్తపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు మృతుడు ముత్తన్న ను పిలిపించి సర్ది చెప్పారు. అయితే మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీసులు కౌన్సిలింగ్ పేరుతో కొట్టడంతో మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయంపై ఎస్సైను విశాలాంధ్ర ప్రతినిధి ఫోన్లో సంప్రదించగా భార్య భర్తల పంచాయతీ కాబట్టి కొట్టలేదన్నారు. మృతుని కుటుంబ సభ్యులు భార్య మరియు వారి కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి మృతికి గల కారణాలను తెలపాలని డిమాండ్ చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య లక్ష్మి ఉన్నది.

అంగన్వాడీల ఉసురు తగలక ముందే సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు : అంగన్వాడి ల ఉసురు తగలక ముందే ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని లేదంటే ప్రభుత్వానికి రోజులు దగ్గర పడతాయని ఏఐటీయూసీ,సీఐటీయూ కార్మిక సంఘాలు హెచ్చరించాయి.శనివారం చౌక్ దగ్గర జరిగిన 24 గంటల దీక్షలు 33వ రోజు సమ్మె కొనసాగింది. దీక్షలలో కర్నూల్ అర్బన్ 4 సెక్టార్ నుండి అంగన్వాడీలు టీఎస్ విజయలక్ష్మి ,ఎం సుమలత ,స్రవంతి, నాగమణి, వై లక్ష్మీదేవి ,పి కనకమ్మ ,స్వర్ణకుమారి, హైమావతి ,రేణుక, కె.వెంకటలక్ష్మి, ఈదమ్మ ,సావిత్రి ,సుజాత బాయ్, ముని ,రాబి, నాగమణి, శివకుమారి, వహీదా ,అరుణ, నాగ శేషమ్మ, మంజుల దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి ఎ.చంద్రశేఖర్,అంగన్వాడీ జిల్లా జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.నిర్మల, సిఐటయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ రాధాకృష్ణ ,ఎండి అంజిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలు జరిపి అంగన్వాడీలను అవమానకరంగా చేసే విధంగా చర్చలు జరిగాయని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి గాని మంత్రులు పాల్గొనకుండా సలహా దారునితో చర్చలు జరపడం ఏంటని వారు ప్రశ్నించారు. ఆరు దఫాలుగా జరిగిన చర్చల్లో జీతాల విషయం మాట్లాడితే ఆ విషయం గురించి మాట్లాడకుండా పది డిమాండ్లు నెరవేర్చాం ఇంకొక డిమాండ్ నెరవేర్చాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.ప్రధాన డిమాండ్ గా జీతాలు పెంచడమేనని ఇది మాట్లాడ కుండా వేరే విషయం మాట్లాడడం ఏమిటని వారు తెలిపారు. ప్రభుత్వం జీతాలు పెంచమంటే ఇది సరైన సమయం కాదని ఐదు సంవత్సరాలకు ఒకసారి జీతాలు పెంచుతామని వచ్చే ఏప్రిల్ నెలలో జీతాలు పెంచుతామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారు తెలిపారు. దీక్షలలో ప్రజానాట్య మండలి కళాకారులు ఇ.రాజు,సుంకన్న,సుబ్బరాయుడు,చిట్టి,లోకేష్ ,రాం బాబు వారి బృందం కళారూపాల ద్వారా ఆటపాటల ద్వారా అంగన్వాడీలను ఉత్సాహపరిచి వారి సమ్మెకు సంఘీభావం తెలుపుతూ మీరు ఇంకా ముందు కెళ్లండి అని వారు ధైర్యాన్ని పాటల ద్వారా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.విజయ ,రామాంజ నేయులు, కె రామకృష్ణ , కె సుధాకరప్ప ,ఎస్ మహమ్మద్ ,రఫీ ,ఏఐటీయూసీ నాయకులు రామాంజనేయులు ,అంగన్వాడీ అధ్యక్షులు బి రేణుక ,మరియు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

కంచే చేను మేస్తే అడిగేవారు ఎవరు...?

ఎంప్లాయే...... గొలుసు దుకాణ నిర్వహణ
మామూళ్ల మత్తులో అధికారులు

విశాలాంధ్ర - కల్లూరు: వైన్ షాపులో విధులు నిర్వహించే సిబ్బందే గొలుసు దుకాణాలను స్వేచ్ఛగా నిర్వహిస్తూ ఆదాయాలు అర్జిస్తున్న పట్టించుకునే నాధుడే కరువాయాడని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని ఉలిందకొండ, చిన్నటేకూరు, పందిపాడు, లక్ష్మీపురం తదితర గ్రామాలలో ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తుంది. అయితే ఉదయం 11 గంటల నుండి రాత్రి దాదాపు 10 గంటల వరకు మద్యం దుకాణాలను లక్షల జీతాలు నెలనెలా ఇస్తూ సిబ్బందితో నిర్వహిస్తుంది. అయితే మద్యం షాపులో పనిచేసే కొంతమంది సిబ్బంది ఆయా గ్రామాల్లోని అధికార పార్టీ నాయకులు అండదండలతో ఎక్కిన సిబ్బంది గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు ఏర్పాటు చేసుకొని స్వేచ్ఛగా నిర్వహిస్తున్నారు. కంచే చేను మేస్తే అడిగే వారెవ్వడంటూ మద్యం షాపులో పనిచేసే సిబ్బంది మద్యం సీసాలను ఇష్టానుసారంగా అధిక ధరలు పెట్టి మద్యం షాపులు బంద్ అయిన సమయంలో విక్రయించి వచ్చిన ఆదాయాలను వాటాలు వేసుకొని పంచుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాష్ట్రంలోని మద్యం గొలుసు దుకాణాల్లో ఏరులై పారుతున్న సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టిపటనట్లు మద్య నిర్వాహకులు ఇచ్చే మామూలు కలవాటపడి పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మరోపక్క మద్యం షాపులో విధులు నిర్వహించే సిబ్బంది మద్యం సీసాలను వారికి అనువైన ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించుకుంటుంటే అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఉలిందకొండ గ్రా మంలో మద్యం షాపులో పనిచేసే ఓ ఉద్యోగి అండద ండలతో రాత్రి,పగలు తేడా మద్యం సీసాలు స్వేచ్ఛగా విక్రయిస్తున్న ఆయన ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తాను గత కొన్నివే లుగా మద్యం షాపులో పనిచేస్తూ షాపు తన కనుసందానాల్లో నడుస్తుందనిబహిరంగంగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. చిన్నటేకూరు, తడకనపల్లి, పెద్దటేకూరు, బస్తి పాడు,బొల్లవరం,పర్ల,రేమడూరు, పుసులూరు,కొంగన పాడు తదితర గ్రామాలలో మద్యం గొలుసు దుకాణా లను ఆయా గ్రామాల్లో పని చేసే ఎంప్లాయిస్ విక్ర యాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. వేలకు వేలు జీతాలు తీసుకోవడమే కాకుండా గ్రామాల్లో అక్రమంగామద్యం దుకాణాలను ఏర్పాటు చేసుకొని ఆదాయం అర్జిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి భారీ గండి కొడుతున్న పట్టించుకోవడంలేదని అధికారుల పై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కోటి సంతకాల సేకరణ

అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలో 33వ రోజు అంగన్వాడీల సమ్మె లో భాగంగా స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సిఐటీయూ బి.కార్యదర్శి రాముడు, ఏఐటీయూసీ కార్యదర్శి యు.తిమ్మగురుడు, ఐఎఫ్ టియూ కార్యదర్శి ఎస్.రాజు ల అధ్వర్యంలో ఏపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళు కృష్ణవేణి, నూర్జహాన్, హస్సత్ బేగం, అనురాధ, మల్లీశ్వరి అధ్యక్షతన అంగన్వాడీల సమ్మె శిబిరం నుండి సోమప్ప సర్కిల్ ర్యాలీ చేసి అక్కడ ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేపట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఇందులో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం లోని మంత్రు లు మా నాయకులతో జరిపిన చర్చల్లో అవమానకరంగా వ్యవహరించారని,మాకు ఇక మీదట మంత్రులతో చర్చలు వద్దని,మా రాష్ట్ర నాయకులతో సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చి చర్చలు జరిపి మా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్మాకు భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తక్షణమే మా న్యాయమైన కనీస వేతనం ఇరవై ఆరువేల రూపాయలు, గ్రాచ్యుటీ, పెన్షన్ అమలు చేయాలని, తెలంగాణలో మాదిరిగా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న సీఎంతో ముఖాముఖి కార్యక్రమాన్ని, ఏపిలో కూడా సీఎం తక్షణమే స్పందించి అంగన్వాడీలతో ముఖా ముఖి కార్యక్రమాన్ని నిర్వహించి, వారి న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అందుకే సీఎం జగన్మోహన్ రెడ్డికి తెలిసొచ్చిందెందుకు కోటి సంతకాల సేకరణ చేపట్టామని తెలిపారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ ఏఐటీయూసీలోకి చేరిక

విశాలాంధ్ర - ఆదోని : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ 56 మంది కార్మికులు సీఐటీయూ నుండి ఏఐటీయూసీలోకి చేరడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు తెలిపారు. శనివారం రెవెన్యూ భవన్‌లో వేద వ్యాసముని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, మండల అధ్యక్షులు రాజు, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నుండి డివిజన్ ఉపాధ్యక్షులు వి.బసవన్న గౌడ్, డివిజన్ జాయింట్ సెక్రెటరీ టి. భాస్కర్ విద్యుత్ మీటర్ రీడర్స్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు వీరేష్, నరసింహారెడ్డి, గని, దివాకర్ చరణ్, మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆదోని డివిజన్ నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ గౌరవాధ్యక్షులుగా శ్రీ వెంకన్న, డివిజన్ అధ్యక్షులుగా మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గా వెంకటేశ్వర్లు కోశాధికారి వేద వ్యాసముని ,ఉపాధ్యక్షులుగా ఫిరోజ్, దత్తు జాయింట్ సెక్రటరీలుగా రామాంజనేయులు, వన్నూర్, లక్ష్మన్న, ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా,చరణ్, షేకన్నా,రామన్న గౌడు, పి.మల్లికార్జున స్వామి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

బస్సు లారి.. ఢీ ...అర్ధం రాత్రి రహదారిపై అర్తనాదాలు

- ▶▶కళ్యాణ దుర్గం నుండి శ్రీ శైలం వెళ్తున బస్సు ప్రమాదం
- ▶▶ఒకరు మృతి....13 మంది కి గాయాలు

ప్రమాదంలో నుజ్జు అయిన బస్సు

విశాలాంధ్ర - కల్లూరు : అర్ధరాత్రి లారీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా 13 మంది తీవ్ర గాయాల పాలైనట్లు ఉలిందకొండ పోలీసులు తెలిపారు.ఈ మేరకు మండల పరిధిలోని కొంగనపాడు ఎర్రకత్వ క్రాస్ రోడ్డు సమీపాన జాతీయ రహదారి 44 పై రాయదుర్గం నుండి హైదరాబాదుకు పౌడర్ లోడుతో వెళ్తున్న ap 39 x2125 లారీ ముందు టైర్ పంచర్ కావడంతో నడిరోడ్డుపై అర్ధరాత్రి నిలిచిపోయింది. డ్రైవర్ లారీ టైర్లు మార్చుతుండగా క్లీనర్ లారీ చుట్టూ రాళ్లు పెట్టేందుకు వెళ్లాడు. కళ్యాణదుర్గం నుండి శ్రీశైలం కు వెళ్లే apo370355 ఆర్టీసీ బస్సు లారీ వెనుక భాగాన తగిలింది. దీంతో డ్రైవర్ బస్సులో ఇరుక్కుపోగా నిద్రలో ఉన్న ప్రయాణికులు ఏం జరిగిందో లేదో చూసుకునే టయానికి గాయాలపాలై కొందరు లబోదిబోమని కొందరు ప్రాణాలు నరి చేతిలో పెట్టుకొని బస్సు నుండి బయటకు దిగి రోడ్డుపై అర్ధరాత్రి క్షతగాత్రులు అర్ధనాథాలు చేశారు. లారీ డ్రైవర్లు ప్రమాదం జరగడంతో అక్కడి నుంచి పారిపోయారు. బస్సు డ్రైవర్ రామాంజి (50) బస్సులో ఇరుకపోగా తోటి వాహనదారులు ప్రయాణికులు బయటకు తీసి కర్నూల్ సరోజన ఆస్పత్రికి తరలించారు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణికులు 108 వాహనానికి సమాచారం ఇచ్చి 100 డయల్ కాల్‌కు ఫోన్ చేయగా ఉలిందకొండ పెట్రోలింగ్ వాహనం పోలీసులు రహదారి సిబ్బంది సంఘటన స్థలానికి రోడ్డుకు అడ్డంగా ఉన్న బస్సు లారీలను చాకచక్యంగా రోడ్డు సైడ్ కు తరలించి క్షతగాత్రులను కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రామాంజి

ప్రతి కార్యకర్తకు అండగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: అన్ని సామాజిక ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు సమన్వయం చేస్తూ జెండా పట్టిన ప్రతి కార్యకర్తకు శ్రీశైలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి అండగా నిలిచారని పట్టణ ఉపాధ్యక్షులు వరకవి నాగరాజు, మూల సుబ్బయ్యలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని శాలువతో పూల పుష్పంతో గౌరవప్రదంగా సన్మానించారు. నీలాంటి యువకులు పార్టీ కోసం ఉత్సాహంగా పని చేయాలంటూ తెలిపారు. పట్టణ ఉపాధ్యక్షులు వరకవి నాగరాజుకు సన్మానించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కీలకంగా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగుతామని పట్టణ ఉపాధ్య క్షులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి తెలియజేశారు.

పట్టణ ఉపాధ్యక్షులుగా మూల సుబ్బయ్య

పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్నిక అయిన సందర్భంగా పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని మూల సుబ్బయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజ గోపాల్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ కురిపాటి విజయ్ చౌదరి, జయకృష్ణ, శ్రీహరి, ఎన్. ఎస్. రషీద్, జహీం మారుబోతుల విజయ్, సుల్తాన్, సింగిల్ విండో చైర్మన్ సురేష్, డీలర్ రమణ, వైసీపీ యువ నాయకులు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ నందు 5 కోట్ల11లక్షల వ్యయంతో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఇందులో భాగంగా సర్వజన హాస్పిటల్ నందు 1కోటి6లక్షలతో నూతనంగా నిర్మించిన బాలల సత్వర చికిత్స కేంద్రం, మెడికల్ కళాశాలలో 1కోటి50 లక్షలతో లెక్చరర్ హాల్ మరియు నూతన ఓపీ రిజిస్ట్రేషన్ సెంటర్లను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, డీఎంహెచ్ఓ డా. వెంకటరమణ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.వరప్రసాద్, డీసీహెచ్ఎస్ డా. జప్పుల్లా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.స్వర్ణలత, డా.మహబూబ్ బాష, కౌన్సిలర్లు సమ్మద్, తబ్రేజ్, వైసీపీ నాయకులు రహంతుల్లా, అమృతరాజ్, శివనాగిరెడ్డి, జలీల్ బాషా, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధానంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధి చేపట్టేందుకు అత్యధిక ప్రాధాన్యత వహించారన్నారు. వైద్య రంగంలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు దాదాపుగా 5కోట్ల11 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఇందులో నేడు సర్వజన హాస్పిటల్ నందు 1కోటి6లక్షలతో నూతనంగా నిర్మించిన బాలల సత్వర చికిత్స కేంద్రం, మెడికల్ కళాశాలలో 1కోటి 50 లక్షలతో లెక్చరర్ హాల్ మరియు నూతన ఓపీ రిజిస్ట్రేషన్ సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, అలాగే స్పెషలిస్ట్ వైద్యులు, వైద్య సిబ్బందిని అన్ని వేలలా అత్యవసర సేవలను అందించేందుకు అందుబాటులో ఉంచామన్నారు.

పితృ వాఖ్య పాలకుడు రాముడు

విశాలాంధ్ర - వెలుగోడు : సఖల సుఖభోగాలతో తుల తూగవలసిన స్థితిలో ఉన్నప్పటికీ పితృవాక్య పరిపాలనకై, ఆధిక్యాన్ని కాదని ఆదర్శాన్ని పాటించిన శ్రీరామచంద్రుడు సమస్త మానవాళికి నాడు నేడు ఎల్లప్పుడూ ఆదర్శమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, వెలుగోడు మండలం, వేల్పనూరు గ్రామంలో వెలసిన శ్రీ అంకాల పరమేశ్వరి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు ఉదారు రామలింగేశ్వర రెడ్డి, అర్చకులు సురేంద్ర శర్మ, నానిశర్మ, గుండం శేఖర్ రెడ్డి, పోతం నారాయణ రెడ్డి, తువ్వా రఘునాథ రెడ్డి, కాతా రమణారెడ్డి, నూకల భాస్కర రెడ్డి, లక్ష్మీ కాంతరెడ్డి గాంధి, రెడ్డిగారి రామలింగేశ్వర రెడ్డి, బన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, భజన మండలి సుద్దుల మల్లయ్య, నీలి వెంకటేశ్వర్లు, తిరుపాల్ రెడ్డి, పల్లె వెంకట్రామిరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బుడ్డా శేషారెడ్డి భక్తులకు సకల సదుపాయాలతో పాటు ప్రసాదం ఏర్పాటు చేశారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయండి

రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు వెల్లడి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు జిల్లా నలుమూలల నుండి దళితులు గిరిజనులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర మాల మహానాడు గౌరవ అధ్యక్షులు లింగస్వామి,రాష్ట్ర అధ్యక్షులు బెల్లం రాజ్ కుమార్,విక లాంగుల రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, కంప్యూటర్ సెంటర్ అధినేత రామారావు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అధ్యక్షులు రాజశేఖర్, గిరిజన సమైక్య జిల్లా నాయకులు మల్లేష్ నాయక్ ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. శనివారం దళిత గిరిజన సమాఖ్య మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ విద్యా సంస్థల కళాశాల నందు స్వామి వివేకానంద ఆడిటోరియంలో రౌండ్ టేబుల్ సమావేశం గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బాలు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో బందర్ రోడ్డు ప్రధాన కూడలిలో విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 19 వ తేదీన ఆవిష్కరిస్తున్నరని అందువల్ల జిల్లా నలుమూలల నుండి ప్రతి దళితలు బడుగు బలహీన వర్గాల ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ గ్రహాన్ని 18 ఎకరాల స్థలంలో సుమారు 400 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం ఒక జగన్మోహన్ రెడ్డి దమ్మున్న నాయకుడిగా నిరూపించుకున్నారనీ దీంతో దళితులందరం జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని అలాగే ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా హరిజన గిరిజనులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి బాటలు వేశారని ఈ కొనియాడారు.గతంలో చంద్రబాబు నాయుడు కూడా అంబేద్కర్ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి మోసం చేశారన్నారు. ప్రస్తుతము రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ నిధులతో చేపట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల దళిత గిరిజనులు,బడుగు బలహీన వర్గాల ప్రజలు గర్వించదగ్గ విషయం అన్నారు. ముఖ్యంగా నంద్యాల ప్రధానసెంటర్లలైన శ్యామ కాలువ, టేక్కే మరియు ఆడిటోరియం ప్రాంతాలలో మహాను భావుడైన అంబేద్కర్ కాంక్ష విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిని కలిసి రెండు నెలల క్రితం వినతి పత్రం సమర్పించామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకి ఆరాధ్యుడైన రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహం తప్పనిసరిగా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంవల్ల ఎమ్మెల్యే కు పై నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు చింతలయ్య,మద్దయ్యలు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం చేసిన మానవ మృగంలను అరెస్టుచేయాలి

విశాలాంధ్ర - గోనెగండ్ల : దేవనకొండ మండలంలోని పి.కోటకొండ గ్రామంలో అభం శుభం తెలియని ఐదు సంవత్సరాల బాలికకు మాయ మాటలు చెప్పి బైటికి తీసుకువెళ్లి అత్యంత పాశవికంగా అత్యాచారం చేసిన మానవ మృగం మునిరంగడుని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకు ఇలాంటి పాశవిక సంఘటనలు పెరిగిపోతున్నాయని, ఘటనల పట్ల అధికారుల నిర్లక్ష్యమే వీటి పెరుగుదలకు కారణమన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల అత్యాచారాలు, హత్యలు, అవమానాలు, కుల వివక్షత జరిగినప్పుడు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యక్షంగా ఘటన ప్రాంతానికి వెళ్లి బాధితులకు భరోసా ఇచ్చి ఘటనలకు కారణమైన వారిని కఠినంగా శిక్షించినప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని, కానీ అలాంటి ప్రయత్నం జిల్లాలో జరగడం లేదన్నారు. జిల్లాలో మహిళా కలెక్టర్ ,ఎస్ పి లుబ్బటన ప్రాంతాన్ని బాధితులను సందర్శించి వారికి భరోసానివ్వడంతోపాటు, మునిరంగని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

చెవిలో పువ్వుతో అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర - వెల్దుర్తి : ఏపి అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన సమ్మె శనివారం నాటికి 33వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఏపిలోని అంగన్వాడీలకు చెవ్వులో పూలు పెట్టి, నుదుట నామాలు దిద్దారంటూ నిరసనగా చెవ్వులో పువ్వుతో, మూడు నామాల ఆకృతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడివర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు శిరీష మాట్లాడుతూ శుక్రవారం అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల యూనియన్ నాయకులతో,కార్మిక సంఘాలను చర్చలకు పిలిపించి, మీ డిమాండ్లను కొంత టైం ఇస్తే నెరవేరుస్తామనిచెప్పి చెవిలో పువ్వు పెట్టి పంపించారన్నారు. దీనివలన ఎటువంటి ప్రయోజనం లేదని,సమ్మె శరణం అని భావించి సమ్మెను కొనసాగించడం జరిగిందన్నారు. దీక్షలో రాముళ్ళకోటఅంగన్వాడి సెక్టర్ నాగలక్ష్మి, రామేశ్వరి, శారద, అరుణ, జయమ్మ, రేణుకలుకూర్చున్నారు. వీరికి అంగన్వాడీ వర్కర్లు సెమీనా, రేణుకలు నిమ్మరసం ఇచ్చి సమ్మెనువిరమించారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల ఏపి అంగన్వాడి వర్కర్లు,హెల్పర్ల నాయకురాలు సావిత్రి, వరలక్ష్మి, ఈదమ్మ, సుజాత, సునీత, హెప్సిబాలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - ఆస్పరి : మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆస్పరి యూత్ సేవాసమితి ఆధ్వర్యంలో ఈ నెల14,15, 16వ తేదీలలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రామకృష్ణ, మహేష్, నరసింహ, అరవిందు, నరసప్ప, హేమంత్ లు తెలిపారు. శనివారం హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనదలచిన టీంలు 14వ తేదీ లోపు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. ఇందులో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.20,116, రెండోబహుమతిగా రూ.10,116, మూడో బహుమతిగా రూ.5116లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయమన్నారు. కార్యక్రమంలో హనుమంతు రెడ్డి, విజయ్, వీరేష్, రవి, బాలముని, హేమంత్, శివ, సంజన్న, బాలు పాల్గొన్నారు.

శ్రీవల్లెలాంభదేవి సన్నిదిలో..

విశాలాంధ్ర-కోడుమూరు : కోడుమూరు శివారులోని హంద్రినది ఒడ్డున వెలసిన చదువుల తల్లి వల్లేలాంభదేవి అమ్మవారినివైసీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జిగా ఎంపికైన డాక్టర్ ఆదిమూలపు సతీష్ దర్శించుకున్నారు. శనివారం కోడుమూరు చేరుకున్న ఆయన జడ్పిటిసి రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ రమేష్ నాయుడులతో కలిసి హంద్రీ నది ఒడ్డున వెలసిన చదువులతల్లి శ్రీవల్లేలాంభదేవి ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద ఉన్న ఆధ్యాత్మిక గురువు పకీరప్ప తాతార్యుల వారి ఆశీస్సులు తీసుకున్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారథి ఆర్. కౌలుట్ల యాదవ్ పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరులో జరిగే ధర్మ పోరాట సభను శుక్రవారం అడ్డుకొని భారతచైతన్య యువజనపార్టీ వ్యవస్థపాక జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ మీద పోలీసులు దురుసుగా ప్రవర్తించిన తీరు,కార్యకర్తలపై దాడికి పూనుకోవడం వంటి సంఘటనలను చూస్తూ ఉంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే సందేహం వ్యక్తం అవుతుందన్నారు. శాంతియుతంగా తలపెట్టిన ధర్మ పోరాట సభను అడ్డుకోవటమే కాకుండా బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పై పోలీసులు ప్రవర్తించిన తీరు సహించరానిది అన్నారు. బీసీవై పార్టీ కార్యకర్తలను విచక్షణ రహితంగా ఈడ్చికెళ్లి, చెప్పుతో కొట్టడం, బలవంతంగా జీపులోకి తోస్తూ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి అక్రమ కేసులను బనాయించటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.పార్టీ కార్యకర్తను చెప్పుతో కొట్టిన పోలీస్ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రూ.61 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-నంద్యాల: నంద్యాల పట్టణంలోని 13వ వార్డులో రూ.26 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్లు, అలాగే 14వ వార్డులో రూ.35 లక్షలతో డ్రైనేజ్లను శనివారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, కౌన్సిలర్స్ విమలమ్మ, కాల్వ సరస్వతి, వార్డు ఇన్చార్జిలు సోమశేఖర్ రెడ్డి, నాగరాజు చేతులమీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పట్టణాభివృద్ధి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, అభివృద్ధి పనులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపడుతున్నామన్నారు.

ఎమ్మార్వో పై చర్యలు తీసుకోండి-లోక్ సత్తా పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ రామదాసు గౌడు

విశాలాంధ్ర - దేవనకొండ : దేవనకొండ మండల తహసిల్దార్ వెంకటేష్ నాయక్ విపరీతమైన అక్రమాలు ,అసలే నిత్యం కరువు మండలం పొట్టకూటికోసం వలసలు వెళ్ళే ప్రాంతం అలాంటి ప్రజలను వారి సాగు భూములను వారికి ఎక్కించటానికి లంచాలకు పాల్పడు తున్నారన్నారు. అదే లంచాలు ఇస్తే ఏ పనైనా చేస్తార న్నారు. వాగులు సైతం సబ్ డివిజన్ లు చేసి ఎక్కించే స్తున్నారన్నారు. మండలంలో చాలావరకు సాగులో లేని వారికి కూడా అసైన్మెంట్ కింద డీకేటి పట్టాలు మంజూ రు చేశారని వారు ఆరోపించారు. సాగులో ఉన్న రైతు లకు మాత్రం అసైన్మెంట్ క్రింద పెట్టి డీకేటి పట్టాలు మంజూరు చేయడానికి ఒక ఫైలుకు దాదాపు 20 వేల దాకా వీఆర్వో వసూలు చేస్తున్నారని వారన్నారు. త్వరలో బాధితులతో వచ్చి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని ఆయన తెలిపారు. సిఫారసులు చేసిన వారికే అసైన్మెంట్ కింద డీకేటి పట్టాలు మంజూరు చేస్తూ సామాన్యులకు మాత్రం రెండవ జాబితా పేరు చెబుతూ కాలయాపన చేస్తున్నారని వారన్నారు. ఇంతకుముందు పనిచేసిన గడివేముల మండలం మరియు కర్నూలు మండలాలో కూడా విపరీతమైన అక్రమాలకు పాల్పడి కోట్లు కూడబెట్టారన్నారు. కర్నూలులో పనిచేసే సమయంలో ఈయన చేసే అక్రమాలకు ఏసీబీ ట్రాప్ చేయగా ఇతని స్థానంలో కింద స్థాయి ఉదోగులు బలి అవ్వగా ఇతను తప్పించుకొని అక్కడ నుండి ఈ దేవనకొండ మండలంకి వచ్చి ఇక్కడ కూడా అదే అక్రమాలకు తెరలేపారన్నారు, ఇతని ఆస్తుల మీద విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించాలన్నారు. ఇతని ఆస్తులు కర్నూలులో బి.కె.సింగ్ టవర్స్ లో డూప్లేక్ ఇల్లు, అదే బి.కె.సింగ్ అపార్ట్మెంట్ లో ఒక ఇల్లు, అనంతపురంలో ఒక ఇల్లు, విజయవాడలో ఒక ఇల్లు కొంత మంది బినామీల పేర్లతో ఆస్తులు కూడబెట్టారన్నారు. అలాగే వ్యవసాయ భూములు కూడా కొనుగోలు చేసారన్నారు. తక్షణమే ఇలాంటి అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య ప్రజలకు ఒక్కపని ఇతని వలన జరగడం లేదన్నారు. త్వరలో ఎమ్మార్వో ఆస్తుల వివరాలు విజిలెన్స్ అండ్ సి బి సి ఐ డి,వారికి సమర్పిస్తున్నట్లు వారు తెలియజేశారు.

నేరాల నియంత్రణకు పకడ్బందీ ప్రణాళికలు

విశాలాంధ్ర-ఆస్పరి : మండలంలో నేరాలు నియంత్రణకు పకడ్బందీగా ప్రణాళికలు రూపొందిం చి నట్లు సిఐ హనుమంతప్ప తెలిపారు. శనివారం మండల పరిధిలోని కైరిప్పల, కారుమంచి, తంగరడోన గ్రామాలలో సిఐ హనుమంతప్ప విస్తృతంగా పర్యటించి ప్రజలకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భర్తల గొడవలు, కుటుంబ తగాదాలు, భూవివాదాలు, సరిహద్దు తగాదాలతో పోలీస్స్టేషన్ మెట్లు ఎక్కే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలు ప్రశాంత జీవనం అలవర్చుకోవాలని, యువత చెడువసనాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాల పట్ల ఐసిడిఎస్, అంగనవాడి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల్లో పోలీసు శాఖపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో కొత్త వ్యక్తుల సమాచారం, పాత నిందితుల కదలికలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచామని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వరప్రసాద్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉలిందకొండలో జయహో బీసీ గర్జన

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి , నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పాల్గొన్నారు. ఈ బిసి గర్జన కార్యక్రమం లో నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున, పాణ్యం నియోజకవర్గ బీసీ సేల్ అధ్యక్షుడు కృష్ణ యాదవ్,బీసీ సేల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి,కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వాకటి మాదేశ్,తడకనపల్లే సర్పంచ్ సహారా బీ,పెద్దటేకూరు సర్పంచ్ పద్మావతి,మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ యన్ వి రామకృష్ణ,కల్లూరు అర్బన్ ధనుంజయ,జిల్లా కార్యదర్శి కేతురు మదు, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్,ఉలిందకొండ ఐవి రమణ,రంగ స్వామి రెడ్డి, కరీం, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, వాల్మీకి సాధికార కమిటీ బోయ రామకృష్ణ, బోయ గోవిందు,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, జనసేన పార్టీ సలాం బాషా, రాజు, ఈడిగ అమరనాథ్గౌడ్, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, బెస్త సాధికార పీజీ వెంకటేశ్వర్లు, లింగాయత్ కమిటీ అధ్యక్షులు శివ రాజ్,జిల్లెల శ్రీరాములు,వడ్డెర కమిటీ తిరుపాలు,చిన్నటేకూరు రామాంజనేయులు,శేషగిరి, హు మరియు తదితరులు పాల్గొన్నారు.